


19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 06 డిసెంబర్ 2025

# ఘనంగా మంత్రి దామోదర జన్మదిన వేడుకలు



**అందోల్ మేజర్ న్యూస్:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను జోగిపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి దామోదర్ హాజరయ్యారు. పట్టణ ంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను



చేపట్టారు. అనంతరం పబ్బతి హనుమాన్ చౌరస్తా వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి దామోదర్ కట్ చేయగా, మంత్రికి శాలువాను కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, గజమాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ సాయి వెంకటేశ్వర అసుపత్రిలో డాక్టర్ మహిపాల్ ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు. జోగిపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాగర్స్ సురక్ష అసుపత్రిని మంత్రి దామోదర ప్రారంభించారు. అనంతరం అందోలు కేజీబీవి పాఠశాలలో ఏర్పాటుచేసిన బర్త్‌డే వేడుకల్లో పాల్గొని విద్యార్థినీలతో కలిసి కేక్ కట్‌చేసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని మంత్రి ప్రారంభించి, జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్, జిల్లా నాయకులు ఉజ్వల్‌రెడ్డి, గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంజయ్య, సీనియర్ న్యాయవాది కృష్ణ రెడ్డి, మార్క్‌ఫేడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఎం.జగన్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్‌లు డెవిడ్, రాములు, మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, డి.శంకర్, పి.రేఖా ప్రవీణ్, నానినాగరాజ్, దుర్గేష్, చందర్, సత్యం, లక్ష్మణ్, శరత్‌బాబు, రామకృష్ణ, హరికృష్ణాగౌడ్, ప్రదీప్‌గౌడ్, గోహేర్ అలీ,అత్మకమిటీ డైరెక్టర్‌లు చిట్యాల మధు, ఖాలీద్, యాదయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ హైమావతి.....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హైమావతి హెచ్చరించారు. శుక్రవారం మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు రేబర్తి, బైరాన్ పల్లి, కొండాపూర్ గ్రామాలలోని నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాలలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినట్లు తెలిపారు. అభ్యర్థులను మాత్రమే నామినేషన్ కేంద్రాలలో పలికి అనుమతించాలన్నారు. మద్దూరు నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల లోపు జనం గుంపులుగా సంచరించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వద్ద ఉన్న జనాన్ని చదరగొట్టాలని ఏసిపి సదానందం కు కలెక్టర్ ఫోన్లో ఆదేశించారు. అభ్యర్థులను మాత్రమే నామినేషన్ కేంద్రంకు అనుమతించాలని ఇతరులను అనుమతించకూడదని అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట తహసిల్దార్ ఏజీ రహీం, ఎంపీడీవో లు రామ్మోహన్, వీర రాజు, ఎంపీ ఓ మాధవ్ జాదవ్ తదితరులు ఉన్నారు.



# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



4 లో..

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



5 లో..

# సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి.

## మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని బిఆర్ఎస్ మద్దూర్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేక మల్లేశం గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ దాఖలు స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాగిలాపూర్ గ్రామం తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచి బిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. గాగిల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మేక మల్లేశం కు గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి మేక మల్లేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆశీర్వదించి అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈనెల 17న జరిగే ఓటింగ్ ప్రక్రియలో గ్రామస్తులు పూర్తిస్థాయిలో పాల్గొని తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరా

# సర్పంచ్ అభ్యర్థిగా జల్లి రమేష్ కుమార్ నామినేషన్ దాఖలు.....

**చేర్యాల మేజర్ న్యూస్...**



చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన జల్లి రమేష్ కుమార్ శుక్రవారం కడవేరుగు గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి సేవలు అందించానని నేడు జరిగే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు.



# దీవించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.....

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రెడ్డమైన రవీందర్......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

దీవించండి బొబ్బయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రెడ్డమైన రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి క్లస్టర్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా రెడ్డమైన రవీందర్ నామినేషన్ దాఖలు చేశారు.అంతకుముందు బొబ్బయపల్లి గ్రామం నుండి తన మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీతో కుకునూరుపల్లి క్లస్టర్ కార్యాలయం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ దీవించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నిస్వార్థంగా గ్రామ సైనికుడిలా పని చేస్తానన్నారు.బొబ్బాయి పల్లి గ్రామ ప్రజలు నన్ను దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తూమహేందర్ రిడ్డమైన రవి మాజీ ఉపసర్పంచ్ కోల ఉపేందర్ రిడమైన కనకయ్య ఘనమైన మహేష్ శీను లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఖాయం....



## తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు ఖాయమని మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శనిగరం సత్యనారాయణ నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామం నుండి పెద్ద ఎత్తున గ్రామస్తులతో కలిసి బారి ర్యాలీగా వచ్చి సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ ను గ్రామ ప్రజలు నేడు జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ మాట్లాడుతూ నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల ప్రాథమికోన్నత పాఠశాల వంగపల్లి ప్రాథమిక పాఠశాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను డిఇఓ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన అందుతుందన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలన్నారు. వార్షిక పరీక్షలలో మంచి మార్కుల కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఆయన వెంట ఎంఈఓ వరదరాజు, హెడ్మాస్టర్ లు ఉపాధ్యాయులు ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా రేణుక కనకరాజు నామినేషన్ దాఖలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన కాసర్ల రేణుక కనకరాజు శుక్రవారం లద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి సేవలు అందించానని నేడు జరిగే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు.



# సర్పంచ్ అభ్యర్థిగా మౌనిక అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గడిపే మౌనిక అనిల్ కుమార్ గురువారం లద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి సేవలు అందించానని నేడు జరిగే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు.

# గీతంలో అంతర్జాతీయ సదస్సు

## జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధనపై చర్చ

**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

.భారతదేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19-20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www. lasacon 2025vizag.com, or www. las aindia.com. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

## బిఆర్ఎస్ లో పలువురి చేరిక....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కేశపురం కిష్టయ్య, ఏలూరి బాలకృష్ణ, ఏలూరి వినయ్ కుమార్, మేక కిష్టయ్య, గౌండ్ల ఇస్తారి, తో పాటు పలువురికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు చెవిటి మహేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మేక మహేష్, నారదాసు అశోక్, మేక కొమరయ్య, ఏలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన ముంతాజ్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్షపతి, ఇమ్రాన్, సాయినాథ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గ్రేటర్ బొల్లారం బిజెపి శాఖ అధ్యక్షుడు ఆనంద కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారంలోని ప్రభుత్వ పాఠశాలలో.. విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు. 12 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల మధ్య యుక్త వయసు విద్యార్థులు మత్తు పదార్థాల వంటి ప్రమాదకరమైన దురాలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లకు బానిసలు అయితే జీవితం నాశనమవుతుందన్నారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలంటే వీటికి దూరంగా ఉండాలన్నారు. చదువుపై శ్రద్ధ, క్రమశిక్షణ తల్లిదండ్రులు, గురువుల పట్ల బాధ్యతగా మసులుకోవాలన్నారు. యువత సరైన మార్గంలో ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి జన్మదిన వేడుకలు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు రాయికోడ్ చౌరస్తా లో గల ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మరియు అదే విధంగా వారి నిజ జీవితంలో మరెన్నో ఉన్నంత స్థితిలో ఎదగాలని కోరుకుంటూ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో కొనసాగుతున్న మూడో విడత నామినేషన్ స్వీకరణ లో భాగంగా శుక్రవారం నాడు న్యాల్కల్ తోపాటు ఆయా కేంద్రాలను ట్రైన్ కలెక్టర్ ప్రతిభా శేఖర్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని ఆమె సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ట్రైనీ కలెక్టర్ వెంట ఈ డి ఓ. ప్రమోద్, ఆర్డీవో. దేవుజా. తాసిల్దార్ ప్రభులు, డిప్యూటీ తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు తదితరులు ఉన్నారు.



## మయూరి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



రామచంద్రపురం డివిజన్ లో ఉన్న ప్రతి కాలనీ లో సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తూ, మయూరి నగర్ కాలనీ సుమారు ఉన్న రోడ్ నంబర్ 1,రోడ్ నంబర్ 2 లో సుమారు 32.00 లక్షలతో సీసీ రోడ్ పనులకు,తహసీల్దార్ కార్యాలయంలో నుంచి ట్రాన్స్ఫార్మర్ వరకు వర్షపు నీరు నిలవకుండా సీసీ రోడ్ నిర్మాణం కొరకు 30.00 లక్షలతో కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి,కాలనీ కార్యవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతర కాలనీ లో పర్యటించి,సమస్యలు అన్ని పూర్తి చేస్తున్న సందర్భంగా ఇంకా ఎం అయిన మిగిలి ఉంటే చెప్పాలి అని ఇంటింటికి తిరిగి ప్రజలకు అడిగిన కార్పొరేటర్ .ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య,శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి,రాజు గౌడ్,రమేష్, చక్రవర్తి, భాస్కర్, వేణుగోపాల్, లింగం,సుదర్శన్ రెడ్డి, వీర్శెట్టి,గోవర్ధన్ రెడ్డి,పీటర్,గణేష్,కాలనీ వాసులు.



## కూకట్ పల్లి జోన్లో కలిసిన బొల్లారం మున్సిపాలిటీ

**జిన్నారం మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో బొల్లారం మున్సిపల్ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనమైంది. జిహెచ్ఎంసి ఆదేశాల మేరకు చందానగర్ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి బొల్లారం మున్సిపల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపాలిటీ ఇక గ్రేటర్ పరిధిలోని కూకట్ పల్లి జోన్లోకి వెళ్ళింది. మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ బొల్లారం మున్సిపల్ ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ గా విధులు కొనసాగించనున్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

**- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి**



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**హద్నూర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మతం శెట్టి ప్రవీణ్ కుమార్**



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని హద్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, తనను ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హద్నూర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మతం శెట్టి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికలో భాగంగా మండలంలోని హద్నూర్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మతంశెట్టి ప్రవీణ్ కుమార్ తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామ మాత్రంగానే ఉందని, సర్పంచిగా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొ న్నారు. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకు తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# హోరా హోరి నామినేషన్

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**



మెదక్ జిల్లా కొల్చారం మండలం నర్సాపూర్ కాంసెన్సీ మూడో విడత లో భాగంగా హోరాహోరీ గా సాగిన నామినేషన్లు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ అభ్యర్థ లే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎలక్షన్లో తమ నాయకత్వాన్ని అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు కొల్చారం మండలం గ్రామాల నుండి వివిధ పార్టీలు డిజే చప్పులతో డప్పు చప్పులతో పార్టీల నినాదాలు చేస్తూ కొల్చారం మండలం నామినేషన్ కార్యాలయానికి వచ్చి సర్పంచ్ వార్డ్ మెంబర్లు నామినేషన్ వేశారు కొల్చారం మండల హెడ్ క్వార్టర్ లో పార్టీ నాయకులు కార్యకర్తలు తో పాటు స్వతంత్ర అభ్యర్థులు తో నామినేషన్ పరిసర ప్రాంతాలు జనాలతో కనిపించింది నామినేషన్ వేసేందుకు నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు బలపరిచే వ్యక్తిని మాత్రమే నామినేషన్ కార్యాలయంలోకి పంపించారు నామినేషన్ పరిసర ప్రాంతంలో పోలీసులు ఎటువంటి అల్లర్లు కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు

# గోశాలకు పశుగ్రాసం వితరణ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామయంపేటలోని గోశాలలోని ఆవులకు. కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్న గారి రాజేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,లు వారి ట్రాక్టర్ లో శు క్రవారం గోశాలకు ఎండు గడ్డిని వితరణగా పంపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్,అంజయ్య, లు ఉన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయానికి ఐదు లక్షల విరాళం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శు క్రవారం మేడ్చల్ పట్టణానికి చెందిన గడ్డం లక్ష్మి శ్రీరామ్ గౌడ్ దంపతులు ఆలయ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల విరాళాలని ప్రకటించారు. ఈ సందర్భంగా గురుస్వామి రంజిత్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాంపేటలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించామని ఆ హరిహర పుత్రుని ఆలయం నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చినట్లయితే ఆలయ నిర్మాణంలో తమ వంతు కృషి చేసిన వారు అవుతారని అలాగే ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళాన్ని ప్రకటించడం అయ్యప్ప స్వాములకు అన్నదాన భిక్ష ఏర్పాటు చేసిన గడ్డం లక్ష్మీ శ్రీరామ్ గౌడ్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యాద గౌడ్, బాలకృష్ణ,నవీన్ రెడ్డి,నాయిని వెంకటేశం,రామచంద్రం, బాల్రెడ్డి, నవీన్ గౌడ్, ప్రణయ్ గౌడ్, శ్రీకాంత్,ధనంజయ, శ్రీకర్, గేమ్ సింగ్, కృష్ణ ,సతీష్, సాయి,తపాల్గొన్నారు.

# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏ ప్రభాకర్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి వారి నివాసమైన సంగారెడ్డిలో శుక్రవారం నాడు కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్ రఫిక్ మియా,





# అంగన్వాడి సేవలు బాగున్నాయి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

చేర్ల గోపులారం అంగన్వాడి సెంటర్‌ను తహసిల్దార్ అశోక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రాథమిక విద్య బోధన పద్ధతులు, పాఠ్యప్రణాళిక అమలు, టీచింగ్%-%లెర్నింగ్ మెటీరియల్ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. చార్ట్‌లో ఉన్న బొమ్మలు, ఆకారాలు, రంగులు వంటి విషయాలను ప్రశ్నించగా పిల్లలు వెంటనే సరైన సమాధానాలు చెప్పడం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు చురుకుదనం, అభ్యసన పట్ల ఆసక్తి చూపుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం లోపల, బయట పరిశు భ్రత, వాతావరణం మెరుగ్గా ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోకుండా అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పోషకాహారం, విద్యా వనరులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనసూయ, ఆయా వర్కర్ నిరూప, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి ని కలిసిన సంగారెడ్డి ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం సంగారెడ్డి ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు జిల్లా వైద్యాధికారి వసంత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమాదిత్య ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, జిల్లాల నుండి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



## జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో వారికి కేటాయించిన విధులు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండో విడత వారికి 12 నాడు, మూడో విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని సూచించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు సిబ్బందికి సంబంధించిన రవాణా సౌకర్యం ఏర్పాటు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విధి నిర్వహణ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ విధి విధానాలు, సంబంధిత వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ భుజంగరావు,జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ ,సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లా రవాణా అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన హాస్పిటల్ ప్రారంభం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లోని బైపాస్ రోడ్డులో శుక్రవారం నూతనంగా జనని హాస్పిటల్ టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్, డాక్టర్ కోమలి ఆధ్వర్యంలోని హాస్పిటల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. రాకేష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో అన్ని విభాగాలు అన్ని వసతులతో పాటు రోగులకు అత్యాధునిక వైద్య పరికరాలు అనుభవం గడిచిన డాక్టర్లు చికిత్స చేసేందుకు మరియు రోగులకు సేవ చేసేందుకు అనునిత్యం కష్టపడతారని అందుకు ప్రజలు ఏ రోగం వచ్చిన తమ హాస్పిటల్ కి వచ్చి చికిత్స చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి పట్టణ పెద్దలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి దామోదర రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



**జిన్నారం మేజర్ న్యూస్:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా పటాన్చెరువు నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిశారు. మంత్రికి నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి'తో పాటు పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి




**జిన్నారం మేజర్ న్యూస్:**

సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం వివిధ కంపెనీల దగ్గర సిఐటియు జెండాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమం సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు శుక్రవారం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని టీఐడీసీ పరిశ్రమతో పాటు డక్కన్ ఆటో పరిశ్రమ వద్ద జెండావిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రభాకర్, శేఖర్, శ్రీరాములు, డక్కన ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, నవీన్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



ఆర్థిక ఇబ్బందులు,అనారోగ్య కారణాలవల్ల వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ ఘటన కుకునూరుపల్లి మండలం మేదీనిపూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండలం మేదీనిపూర్ గ్రామానికి చెందిన బోయిని కనకరాజు తండ్రి సత్తయ్య(46) వృత్తి వ్యవసాయం,26 గుంటల భూమిలో వ్యవసాయం కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు గురించి కలత చెంది కుంగిపోయి దాంతో అనారోగ్యం కూడా క్షీణించి గురువారం రాత్రి గదిలో ఇనుప వైపుకు ఉరి వేసుకొని వేలాడుగా మా మరిది నరేష్ పిలిచే క్రిందికి దించే చూడగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కుష్నూర్ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం ఎన్నికైన సర్పంచ్ గారికి ఘనంగా సన్మానం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుష్నూర్ గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల్లో ఏకగ్రీవం అయినా సందర్భంగా నూతన సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ గారికి ఎన్నికైన సందర్భంగా అభినందించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి సహకరించాలి

## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నడికుడ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి వరికోలు పులిగిల్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి మరియు వార్డ్ మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారంని నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలే మా పాలకులని, ప్రజల మేరకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. పార్టీలకు అధికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చెంచారపు యాదవ రెడ్డి పార్థివా దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



జనగామ టౌన్ డిసెంబర్ 5మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు చెంచారపు యాదవ రెడ్డి మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యాదవ రెడ్డి లాంటి మంచి మిత్రున్ని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాదవ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు



ఎనుమాముల, డిసెంబర్ 5 ,మేజర్ న్యూస్ సూర్య, గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ నాగలక్ష్మి దంపతుల కుమారుడు రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం శాలువతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, రామకృష్ణ, సాయి. ఇనుముల ప్రమోద్, వంగ పవన్, తోట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఆత్మీయ సమావేశం

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగ రామకృష్ణ నీ అధిక మెజారిటీతో గెలిపించండి

## - మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపురం డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాలఘణపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముస్లిం మైనారిటీ సోదరులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగ రామకృష్ణ అభ్యర్థిత్వానికి మద్దతుగా వారికి కేటాయించిన రిమోట్ గుర్తు కి ఓటు వేసి ఆశీర్వదించండి అని కోరారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు, ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరికలు

## - జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 05 మేజర్ న్యూస్): బిజెపితోనే పరి పాలనా సాధ్యం పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ నర్మెట డిసెంబర్ 5 ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపితోనే దేశంలో పరిపాలన సాధ్యమవుతుందని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుకుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య అన్నారు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆనందాస్ నాగరాజు బిజెపిలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో అనిల్ మండలమాజీ అధ్యక్షులు రంగు మురళి అనిల్ కుమార్ సిద్ధులు ఆంజనేయులు అవినాష్ కృష్ణమూర్తి అశ్విని రాజు జహంగీర్ భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మోషన్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు అవార్డ్స్ అందచేత


## - టాప్ 10 మంది విద్యార్థులకు ఉచిత విద్యకు అవకాశం



హసన్పర్తి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య).నవంబర్ 23న మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు ఈ రోజు మోషన్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో షీల్డ్స్, మెమంటో తో పాటు ఫ్రీ అడ్మిషన్స్ కోసం అగ్రిమెంట్ బాండ్ లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా టాప్ 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అభినందనలు తెలియ జేశారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ ఐన మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హన్మకొండ లో బ్రాంచ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే అనేక మంది ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించి వరంగల్ నగరంలోనే అత్యుత్తమ కాలేజిగా గుర్తింపు పొందింది అని అన్నారు.ఇక్కడ బ్రాంచ్ లో ఐఐటీ, నీట్ కోచింగ్ లో నిష్ణాతులైన సీనియర్ కోటా అధ్యాపకులు, కోటా మెటీరియల్ అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. మోషన్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఫీజులో 40 శాతం రాయతీ ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఈ అవకాశాన్ని ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్స్ మరియు మిగితా వివరాల కోసం 9703000850 /851/852 నెంబర్ లకు గాని, మోషన్ కాలేజీ నయీమ్ నగర్ హన్మకొండ బ్రాంచ్ నందు సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూప్ సురేందర్ సాహి, మిథున్, పాఠక్, కాలేజీ సిబ్బంది రాజు, లక్ష్మణ్, మౌనిక, ఉమ పాల్గొన్నారు.

# సర్పంచ్ రేసులో పోటీ ఉత్కంఠ

- ఇంటింటా ప్రచారం – వీధులన్నీ సందడి
- రచ్చబండలు రాజకీయాల కేంద్రంగా మారిన గ్రామాలు




భీమదేవరపల్లి, డిసెంబర్ 05 (మేజర్ న్యూస్ సూర్య) :గ్రామపంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచే మండల వ్యాప్తంగా రాజకీయ వేడి పెరుగుతూనే ఉంది. ఇప్పుడు పోలింగ్ రోజు దగ్గరపడుతుండటంతో ఈ వేడి మరింత ఉద్ధృతమైంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రతి ఓటును తమ వైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ముమ్మరంగా నిమగ్నమయ్యారు.

**గ్రామాల్లో అంతా ప్రచార సందడి**

ఉదయం తొందరగానే అభ్యర్థులు, వారి అనుచరులు గ్రామ వీధుల్లోకి రావడంతో పల్లెలు సందడిగా మారుతున్నాయి. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించటం, తమ అభ్యర్థిత్వానికి గల కారణాలు వివరించడం, పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తుచేయడం ఇలా ప్రతి ఇంట్లో ఎన్నికల జోష్ కనిపిస్తోంది. కొన్నిచోట్ల ర్యాలీలు, కొన్ని చోట్ల చిన్న కూటములు, మరోచోట ప్రచార గీతాలు వినిపిస్తూ గ్రామాలు పండగ వాతావరణంలోకి వెళ్లాయి.

**రచ్చబండ రాజకీయాలు తెరమీదకి**

చాయ్ దుకాణాలు, రచ్చబండలు, పాలు తీసుకునే లైన్లు ఎక్కడ చూసినా ప్రధాన చర్చ ఇదే..ఎవరు గెలుస్తారు? ఎవరు మంచి చేస్తారు? పాత అభివృద్ధి పనులు, పరిష్కారం కాని సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ట, వారితో ప్రజల అనుబంధం, ఇవన్నీ ఓటర్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న అంశాలు. ముఖ్యంగా యువతలో ఎన్నికల చైతన్యం కనిపించడం విశేషం. “మన గ్రామానికి నిజమైన నేత ఎవరు?” అన్న ప్రశ్న చర్చలలో ప్రధానంగా వినిపిస్తోంది.

**అభ్యర్థుల్లో వ్యూహాలు, ఓటర్లలో తూకం**

పోటీ కఠినంగా మారడంతో అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను మారుస్తున్నారు. చిన్న సమావేశాలు, డోర్ టు డోర్ సందర్శనలు, మద్దతుదారుల బలపరిచే చర్యలు ప్రతి అభ్యర్థి తన వర్గాన్ని గట్టిగా కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మరోవైపు, ప్రజలు కూడా ఒక్కో అభ్యర్థిని గమనిస్తూ, వారి గత సేవలు, స్వభావం, ప్రజా సంబంధాలను తూకం వేస్తున్నారు.


**పోలింగ్ దగ్గరపడుతుండటంతో ఉత్కంఠ**

పోలింగ్ రోజున ఎవరి వర్గం కార్యాచరణ ఎలా ఉంటుందన్న దానిపై అందరి చూపు నిలిచింది. చాలా గ్రామాల్లో ఉత్కంఠభరిత పోటీ నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంకా 5 రోజులు మిగిలుండడంతో ప్రచారం మరింత దూకుడుతో సాగనుందని స్పష్టమైంది.

# సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితికి రెబల్స్ బెడద

- టికెట్ రాకపోవడంతో పార్టీ ఫిరాయింపులు
- కాంగ్రెస్ టీఆర్ఎస్ లో అగ్రనేతల స్వగ్రామంలో గెలిపించుకునేందుకు నేతల పాట్లు
- మూడో విడత డప్పు చప్పులతో భారీగా నామినేషన్లు

నడికుడ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలో మూడో విడత నామినేషన్ల కొనసాగుతుండగా ప్రధాన అధికార ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితికి సర్పంచ్ వార్డు సభ్యుల రెబల్స్ బెడద కనిపిస్తుంది. కొన్ని గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయాలని కొందరు నేతలు పోటీ పడుతున్నారు. సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామాల వారిగా గెలుపు గుర్రాల ఆర్థికంగా డబ్బు లు పెట్టుకునే నేతలను ఎంపిక చేశారు. అయితే ప్రధాన పార్టీలలో ప్పటివరకు క్రియాశీలకంగా పనిచేసిన నేతలు రిజర్వేషన్లు అనుకూలించిన వారు సర్పంచ్ వార్డ్ మెంబర్ గా పోటీ చేయాలని ఆశించగా అభ్యర్థి ఎంపికలో మాత్రం ఇప్పటి వరకు చేసిన సేవలను గుర్తించకుండా ఎవరు డబ్బులు ఎక్కువగా ఖర్చు పెడతారని ఆర్థిక స్తోమత కల నేతలను ఎంపిక చేయడంతో గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సందట్లో సడే మియాలా ఇప్పటివరకు గ్రామం నుండి సంవత్సరాల క్రితం వెళ్లిన వారు వ్యాపారస్తులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు వారి యొక్క కుటుంబ సభ్యులను ఆర్థికంగా స్థిరపడి గ్రామాల్లో రిజర్వేషన్లు తనకు అనుకూలంగా మారగానే గ్రామాలకు చేరుకొని తమకు టికెట్టు ఇచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలను కొందరిని మచ్చిక చేసుకుని బరిలో నిలవాలని పోటీపడుతుండగా ఇప్పటివరకు కాంగ్రెస్ భారతీయ రాష్ట్ర సమితి



పార్టీలలో పనిచేసిన నేతలు కంగు తింటున్నారు. ఏది ఏమైనా మారిన ఎన్నికల నేపథ్యంలో ఆర్థికంగా డబ్బులు ఖర్చు చేసే వారిని ఎంపిక చేస్తుండడం రాజకీయంగా వ్యాపారంగా మారిందని తాము ఇప్పటివరకు పార్టీకి ఎంతో సేవ చేసి ఆర్థికంగా నష్టపోయామని రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్న నేతలు తమను గుర్తించడం లేదని అగ్ర నేతల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. కొందరు నేతలు అయితే తమకు సర్పంచ్ వార్డ్ మెంబర్గా అవకాశం కల్పించకపోతే తాము ఇతర పార్టీలోకి వెళ్లి అక్కడి నుండి నామినేషన్ వేస్తామని మరికొందరు నేతలు మాత్రం ఇండిపెండెంట్ గానైనా బరిలోకి నిలుస్తామని నామినేషన్ వేస్తుండ డంతో గ్రామాలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని అగ్ర నేతల గ్రామాలలో ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తన సత్తా చాటాలని అందుకు పావులు కదుపు తుం డడంతో గ్రామాలలో విచిత్ర రాజకీయ పరిస్థితులు కనిపిస్తున్నాయి. గెలుపుకు అవ సరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎలాగైనా అయితే ఏకగ్రీవం లేదా భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు పిలుపు నివ్వడం అందుకు సంబంధించి ప్రణాళి కలను రచించడం గమనారం. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో చేస్తున్న వారు సైతం తమ బంధువులను గ్రామాలలో బరిలోకి నిలిపి రాబోవు రోజుల్లో గ్రామాల్లో పట్టు సాధించాలని కొందరు అధికారులు సైతం ప్రయత్నాలు చేయడం గమనారం. ఏదేమైనా గ్రామాలలో రెబల్ అభ్యర్థులు అధికంగా సర్పంచ్ వార్డు సభ్యులుగా నామినేషన్ వేయడం టికెట్ ఆశించి టికెట్ రానివారి సైతం బరిలో నిలుస్తుండడంతో పూర్తిచేసిన అభ్యర్థులను పోటీ నుండి విరమింపు చేసుకో అనే విధంగా చర్యలు చేపట్టడం అగ్రనేతులకు ఇబ్బందులుగా మారినట్లు తెలిసింది. గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యులలో ప్రధాన పోటీ కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్యలో కొనసాగుతుండగా కొన్ని ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థులు సైతం నామినేషన్ వేయడం వారితో పాటు రెబల్ అభ్యర్థులు కూడా అత్యధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడం గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి. సర్పంచ్ వార్డు సభ్య లుగా బరిలోకి ఎవరు ఉంటారు ఎవరు ఉండరని తెలిపాలంటే మరికొన్ని రోజులు వేచి చూడవలసింది.

## మహా అన్న సమర్పణ

- డాక్టర్ మాచర్ల బిక్షపతి
- ఆయుష్మాన్ డైరెక్టర్ జైన రమేష్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్): ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ చౌరస్తా యందు ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న జైన రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు అమ్మ ఫౌండేషన్ టీం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో మహా అన్న సమర్పణ చేసి పుట్టినరోజు జరుపుకున్న జైన రమేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో జైన సంధ్యారాణి డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ జుయిలి, డాక్టర్ అభిలాష్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి బింగి నరసింహులు, గునిగంటి నర్సింగరావు ఎండి అప్రోచ్ ఎండి యాకూబ్ పల్లె హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

– లింగాలఘణపురం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు



లింగాలఘణపురం, డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : ఉంగరం గుర్తుకు తమ అముల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని లింగాలఘణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల లావణ్య రాజు అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు సహకారం తో ముందుకు సాగుతా నని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు. గ్రామ రహదారులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల లభి వృద్ధి. మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టం వీళ్లదే.. అయితే భర్త, లేదా భార్య..


## ఈ 5 పంచాయతీల్లో నిత్య సర్పంచులు వీరే!




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏకగ్రీవాల జాతర కొనసాగుతోంది. మొదటి విడతతో రాష్ట్రంలోనే ఏకగ్రీవ పంచాయితీల స్థానంలో రెండవ స్థానంలో నిలవగా.. రెండు , మూడు విడతల్లో మరిన్ని పంచాయితీలు ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఆదిలాబాద్ బహిరంగ సభ ద్వారా ఏకగ్రీవాలే ముద్దు అంటూ పిలుపునివ్వడంతో ఆ వైపుగానే దూసుకెళుతున్నారు అదికార పార్టీ నేతలు. తాము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. అయితే జిల్లాలోని ఆ ఐదు గ్రామపంచాయితీల్లో మాత్రం రెండు దశాబ్దాలుగా కుటుంబాల పాలనే కొనసాగుతోంది. అయితే భార్య లేదంటే భర్త అన్నట్టుగా సర్పంచ్ పీఠం కొనసాగుతోంది. ఆ గ్రామాలేవో చూద్దాం పదండి.ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మేజర్ పంచాయతీలో ఇరవై ఏళ్లుగా సుంకర్ రావు, కొరెంగా గాంధారి దంపతుల పాలనే కొనసాగుతోంది. ఈ ఇద్దరు భార్య భర్తలు నాలుగు దపాలుగా సర్పంచులుగా పని చేశారు. వరుసగా ఇద్దరూ రెండేసి సార్లు పంచాయతీ ప్రథమ పౌరులుగా కొనసాగారు. 2001లో జరిగిన ఎన్నికల్లో కొరెంగా సుంకర్ రావు విజయం సాధించగా%శొ% 2006లో జరిగిన ఎన్నికలలోనూ సుంకర్ రావు బరిలో నిలిచి 1200 ఓట్ల మెజార్టితో గెలిచారు. 2013లో ఇంద్రవెల్లి మేజర్ పంచాయతీ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో సుంకర్ రావు తన సతీమణి కొరెంగా గాంధారిని బరిలో నిలిపి గెలిపించారు. 2019లో సైతం ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో మరో సారి పోటీచేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఎస్జీ జనరల్ రిజర్వ్ కావడంతో మూడోసారి కొరెంగా సుంకర్ రావు పోటీ చేస్తున్నారు.మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోను ఓ జంట 20 ఏళ్లుగా సర్పంచ్ కొలువును కొనసాగిస్తోంది. కాసిపేట మండలం పల్లంగూడ పంచాయతీకి చెందిన దుస్స విజయ, చందు దంపతులు మూడుసార్లు సర్పంచిగా ఎన్నికయ్యారు. మళ్లీ ఈ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా నామినేషన్ వేశారు. 2001లో దుస్స చందు సర్పంచిగా గెలుపొందగా, 2013లో దుస్స విజయ సర్పంచిగా పోటీ చేసి విజయం సాధించారు. 2019లో ఆమె వైపే ఓటర్లు మొగ్గు చూపి మళ్లీ అవకాశం కల్పించారు. ప్రసుత్తం ఆమె మళ్లీ బరిలో ఉన్నారు. ఈ పంచాయతీలోని పేదింటి బిడ్డల వివాహానికి రూ.10 వేల సాయంతో పాటు, పుస్తెలు, చీరలు అందిస్తూ ప్రజల మనన్నలు పొందుతున్నారు.అటు కొమురంభీం జిల్లా వాంకిడి మండలం దాబా పంచాయతీ ప్రజలు పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల్లో విలక్షణంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 2019లో ఎన్నికల్లో సర్పంచి స్థానం ఎస్టీ మహిళా రిజర్వే రావడంతో.. గ్రామస్థులంతా ఏకతాటిపై నిలిచి కొట్నాక సుమిత్రను, ఆరువార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆమె సర్పంచిగా ప్రజలు ఆశించిన విధంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంతో మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ప్రస్తుత ఎన్నికల్లో రిజర్వేషన్ ఎస్టీ జనరల్ కు రావడంతో.. ఆమె భర్త కొట్నాక జంగును ఏకగ్రీవం చేసేందుకు గ్రామస్థులు తీర్మానించారు. సర్పంచితో పాటు ఆరు వార్డు సభ్యులను ఏకగ్రీవం చేశారు. సర్పంచి అభ్యర్థితోపాటు వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయి. అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉందిఇదే మండలంలోని ఖనర్ం గాం గ్రామపంచాయితీకి పెందూర్ మధూకర్-సుగంధ దంపతులు 20 ఏళ్లుగా సర్పంచులుగా పనిచేస్తూ వస్తున్నారు. ఇరువురు రెండేసి సార్లు పదవుల్లో కొనసాగారు. 2001లో ఎస్టీ జనరల్ రిజర్వేషన్ రావడంతో మధుకర్ బరిలో నిలిచి సర్పంచిగా గెలిచారు. 2006 లో జరిగిన ఎన్నికల్లో తిరిగి రిజర్వేషన్ అనుకూలించడంతో మరోసారి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2013 లో ఎస్టీ మహిళకు రిజర్వు కావడంతో.. భార్య సుగంధ పోటీ చేసి గెలుపొంది ప్రథమ పౌరురాలిగా కొనసాగారు. తిరిగి 2019లోనూ అనుకూలించడంతో తిరిగి సర్పంచిగా కొనసాగారు. ప్రస్తుతం ఎస్టీ జనరల్ రిజర్వ్ కావడంతో మధూకర్ మూడోసారి పోటీ చేస్తున్నారు.కొమురంభీం జిల్లా తిర్యాణీ మండలంలోని గంభీరావుపేట గ్రామ పంచాయ తీకి ముత్యం రాజయ్య-వరలక్ష్మి దంపతులు మూడు సార్లు సర్పంచు లుగా పనిచేశారు. 1995లో బీసీ జనరల్కు కేటాయించగా.. మొదటిసారిగా రాజయ్య విజయం సాధిం చారు. 2006లో బీసీ జనరలు రిజర్వ్ కావ డంతో.. రెండోసారి గెలిచారు. 2019లో జన రల్ మహిళకు రిజర్వ్ అయింది. అప్పుడు తన భార్య వరలక్ష్మిని బరిలో నిలిపి గెలిపించారు. ప్రస్తుతం బీసీ జనరల్ రిజర్వు కావడంతో మూడోసారి రాజయ్య పోటీకి సిద్ధం అవుతున్నారు.

# గ్రామస్తులకు బంపర్ ఆఫర్..

### ఏకంగా ఊరికి బాండ్ పేపర్ రాసిచ్చిన అభ్యర్థి..!




సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో చిత్ర విచిత్రాలు జనాన్ని ఆశ్చర్యపరుస్తున్నాయి.. వింత హామీలతో అభ్యర్థులు ప్రజలను నోరెళ్ళ బెట్టేలా చేస్తున్నారు.. ములుగు జిల్లాలో ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే ఏకంగా ఊరందరికీ ఫ్రీ వైఫై, టీవీ చానల్స్ ప్రసారాలు ఉచితంగా అందిస్తానని హామీ ఇస్తున్నారు. వట్టి మాట కాదు.. ఒట్టు పెట్టి బాండ్ పేపర్ మీద రాసిచ్చి ఊరంతా చర్చగా మారారు..

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో చిత్ర విచిత్రాలు జనాన్ని ఆశ్చర్యపరుస్తున్నాయి.. వింత హామీలతో అభ్యర్థులు ప్రజలను నోరెళ్ళ బెట్టేలా చేస్తున్నారు.. ములుగు జిల్లాలో ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే ఏకంగా ఊరందరికీ ఫ్రీ వైఫై, టీవీ చానల్స్ ప్రసారాలు ఉచితంగా అందిస్తానని హామీ ఇస్తున్నారు. వట్టి మాట కాదు.. ఒట్టు పెట్టి బాండ్ పేపర్ మీద రాసిచ్చి ఊరంతా చర్చగా మారారు..

తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రతి ఇంటికి వైఫై, ఐదేళ్లు టీవీ ఛానల్స్ ప్రసారాలు ఉచితంగా ఇస్తామని అభ్యర్థి హామీ ఇచ్చిన ఘటన ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరిగింది. ఈ మేజర్ గ్రామ పంచాయతీ జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. ఈ నేపద్యంలో పోటీ రసవత్తరంగా మారింది. ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుడ్ల శ్రీలత, %దీ=ూ% పార్టీ బలపరిచిన కాకులమర్రి శ్రీలత హెూరీగా పోటీ పడుతున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి ధనలక్ష్మి పోటీ చేస్తున్నారు.

బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి భర్త చక్రవర్తి వినూత్న హామీలతో కూడిన బాండ్ పేపర్ రాసివ్వడం ఊరంతా చర్చగా మారారు. పంచాయతీ ఫండ్ ప్రతి రూపాయి ఖర్చు.. గ్రామస్థులకు తెలియజేస్తానని అందులో పేర్కొన్నారు..గోదావరి కరకట్ట లీకేజీలు అరికడతామని, సైడు కాలువలు, కోతుల బెడద నుంచి విముక్తి కలిగిస్తామన్నారు. ఇవన్నీ ఒకెత్తయితే ఊరంతా ఉచితంగా వైఫై, టివి చానల్స్ ప్రసారాలు అందిస్తానని ప్రకటన చేశారు. ఏకంగా బాండ్ పేపర్ రాసి ఇవ్వడం చర్చకు దారి తీసింది. మరి జనం ఈ ఉచిత హామీలకు జై కొడతారా లేదా..! వేసి చూడాలి..!

# కోడిగుడ్ల వ్యాన్ బోల్తా.. పరుగులు తీసిన జనం..

జనగామ జిల్లాలో కోడిగుడ్ల వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది.. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న గుడ్లన్ని చెల్లచెదురుగా రోడ్డు పై పడ్డాయి.. కొన్ని కిందపడి పగిలిపోగా.. మరికొన్ని ట్రైలలో అలానే ఉన్నాయి.. అసలే కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో.. రోడ్డుపై పడిపోయిన కోడిగుడ్ల కోసం జనం పరుగులు పెట్టారు.జనగామ జిల్లాలో కోడిగుడ్ల వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది.. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న గుడ్లన్ని చెల్లచెదురుగా రోడ్డు పై పడ్డాయి.. కొన్ని కిందపడి పగిలిపోగా.. మరికొన్ని ట్రైలలో అలానే ఉన్నాయి.. అసలే కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో.. రోడ్డుపై పడిపోయిన కోడిగుడ్ల కోసం జనం పరుగులు పెట్టారు. జనం గుడ్ల కోసం పరుగులు పెడుతుండడంతో ఆ డీసీఎం ఓనర్ తో సహా పోలీసులు ఆ గుడ్లు ఎవరు ఎత్తుకుపోకుండా కాపలా కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..ఈ ప్రమాదం బుధవారం జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై దేవరుప్పుల మండలం మాన్సింగ్ తండా వద్ద జరిగింది.. వ్యాన్ జనగామ నుంచి సూర్యాపేటకు కోడిగుడ్ల లోడ్ తో వెళ్తుంది.. ఈ క్రమంలో కోడిగుడ్ల లోడ్‌తో వెళ్తున్న డీ.సీ.ఏం వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టింది. దీంతో కోడి గుడ్లన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి.అయితే.. గుడ్ల కోసం జనం అక్కడికి వస్తుండటం చూసి పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.. విషయం తెలిసిన వెంటనే %ణజవీ% వ్యాన్ ఓనర్ తో సహా, సిబ్బంది అక్కడికి చేరుకుని వాటిని వేరొక వాహనంలోకి ఎక్కించి తరలించే ప్రయత్నం చేశారు.. అయితే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టుగా పేర్కొంటున్నారు.. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

